APTEL/2009/29308

స్నేహిత
# ఎక్స్‌ప్రెస్

నిజం దాగదు.. వార్త ఆగదు

తెలుగు దినపత్రిక

19-04-2026
ఆదివారం
హైదరాబాద్
సంపుటి: 17 । సంచిక: 176
పేజీలు: 04 । వెల: 5/-
ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్

FOLLOW:
https://epaper.expresstelugudaily.com



2

## డీలిమిటేషన్‌పై ప్రత్యామ్నాయ సూచనలు భేష్

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రియాంక గాంధీ అభినందనలు
- ప్రతిపక్ష ఐక్యతకు మద్దతుగా నిలిచినందుకు ప్రియాంక గాంధీకి సీఎం కృతజ్ఞతలు



భారత మహిళల కలలను ధ్వంసం చేశారని ప్రధాని మోడీ విమర్శించారు. రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీ గిపోయిన నేపథ్యంలో.. దేశ ప్రజలను ఉద్దేశించి శనివారం మోడీ ప్రసంగిం చారు.దేశ హితమే తమకు అత్యంత ముఖ్యమని, కొందరికి మాత్రం దేశం కంటే రాజకీయాలే ముఖ్యమని వి మర్శించారు. దేశ హితం కోసం, నారీ శక్తి హితం కోసం బిల్లు తెచ్చామన్న ఆయన.. మహిళా శక్తిని ఈ దేశం ఇంకా చూడాల్సి ఉందన్నారు. స్వార్థ రాజకీయాల కోసం నారీ శక్తిని అడ్డు కున్నారని అన్నారు.

## భారత నారీశక్తి ఎదగకుండా

# అడ్డుకున్నారు

## బిల్లును అడ్డుకోవటమంటే భ్రూణహత్య చేసినట్లే

### ఈ భ్రూణహత్యలో ప్రధాన పాపం కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే, ఎస్పీ పార్టీలదే

- మహిళల హక్కును అడ్డుకోవద్దని విపక్ష నేతలకు విజ్ఞప్తి చేశా!
- కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కలిసి మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయి
- మహిళా బిల్లును అడ్డుకున్న పార్టీలకు తప్పకుండా శిక్ష పడుతుంది
- డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు అసత్యాలు ప్రచారం చేశాయి
- ఏ రాష్ట్రానికీ నష్టం జరగదని స్పష్టంగా చెప్పాను
- సంస్కరణలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకంగానే వ్యవహరిస్తుంది
- దేశానికి మేలు చేసే ప్రతి నిర్ణయాన్నీ అడ్డుకోవడం కాంగ్రెస్ నైజం
- దేశంలోని మహిళలు, యువతులు కలిసి కాంగ్రెస్‌కు గట్టిగా జవాబిస్తారు
- ప్రతిపక్షాలపై ధ్వజమెత్తిన ప్రధాని మోడీ

**నేషనల్ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:**

పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోయిన తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొలిసారి జాతినుద్దేశించి ప్రసంగించారు. భారత నారీశక్తి ఎదగకుండా అడ్డుకున్నారని ప్రతిపక్షాలపై ధ్వజమెత్తారు. తాము దేశ, నారీ శక్తి హితం కోసం బిల్లు తెచ్చామన్న మోడీ, స్వార్థ రాజకీయాల కోసం విపక్షాలు నారీశక్తిని అడ్డుకున్నాయని అన్నారు."శుక్రవారం పార్లమెంటులో నారీశక్తి వందన్ బిల్లును అడ్డుకున్న పార్టీలకు నేను రెండు విషయాలు చెబుతున్నా. వారు నారీశక్తిని తేలిగ్గా.. తీసుకుంటున్నారు. 21వ శతాబ్దపు మహిళలు దేశంలోని ప్రతి విషయంపై దృష్టి సారిస్తున్నారు. వారి మనసు బాధతో నిండిపోయింది. నిజమేంటో వారికి బాగా తెలుసు. అందువల్ల మహిళా రిజర్వేషన్ల బిల్లును వ్యతిరేకించటం ద్వారా విపక్షాలు చేసిన పాపానికి శిక్ష తప్పకుండా పడుతుంది. ప్రతిపక్షాలు రాజ్యాంగ నిర్మాతలను అవమానించారు. ప్రజలు విధించే శిక్ష నుంచీ తప్పించుకోలేరన్నారు.

మిగతా2లో...

## ఉద్యమకారులకు

# ఇంటి స్థలాలు ఇవ్వాల్సిందే

**ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే కాంగ్రెస్ నేతలు ప్రజల్లో తిరిగే పరిస్థితి ఉండదు**

- భూమి, పెన్షన్ సహా ఇతర హామీలను వెంటనే నెరవేర్చాలి
- 12 ఏళ్లు గడిచిన తర్వాత కూడా పోరాటాలు చేయడం దురదృష్టం
- అసెంబ్లీలో ఉద్యమకారుల కోసం బిల్లు పెడతామని చెప్పి మోసం చేశారు
- కొట్లాడి రాష్ట్రం తెచ్చుకున్న ఉద్యమకారులకు వారి హక్కులను సాధించుకోవటం పెద్ద కష్టం కాదు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత





2

## కాంగ్రెస్ చారిత్రక తప్పిందం చేసింది

- మహిళలకు కాంగ్రెస్ పార్టీ మరోసారి అన్యాయం చేసింది
- మహిళలు, దక్షిణాది రాష్ట్రాలకు మేలు జరిగే బిల్లును అడ్డుకొని విపక్షాలు తప్పు చేశాయి
- రాజకీయాల్లోకి రావాలనుకునే మహిళల ఉత్సాహంపై నీళ్లు చల్లారు
- సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సిందూర్‌ను కూడా అవమానించేలా రాహుల్ గాంధీ మాట్లాడారు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



2




2

## ప్రతి ఒక్కరికీ డిజిటల్ హెల్త్ కార్డు

- నాన్ కమ్యునికెబుల్ డిసీజ్‌లు ప్రజారోగ్యానికి పెద్ద సవాలుగా మారాయి
- జీవనశైలిలో వచ్చిన మార్పుల వల్ల కిడ్నీలు దెబ్బతిని రోగులుగా మారుతున్నారు
- ప్రతి జిల్లాలో ఎన్సీడీ క్లినిక్స్ ఏర్పాటు చేశాం
- అన్ని జిల్లా కేంద్రాల్లో డే కేర్ కేన్సర్ సెంటర్లు ఏర్పాటు చేశాం
- డయాలసిస్ సేవల కోసం ఏటా రూ.220 కోట్ల ఖర్చు చేస్తున్నాం
- మంత్రి దామోదర్ రాజనర్సింహ

## ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలి

- రైతు భరోసా పథకం రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనం
- ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు హాజరయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలి
- రైతు భరోసా విడుదల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



2



## రాజ్యాంగం మార్పు..

# రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర

- ప్రతిపక్షాలు ఓడించింది బీజేపీ దురుద్దేశాలనే
- మహిళా రిజర్వేషన్ల బిల్లు రేపే తెచ్చినా మద్దతు ఇస్తాం
- ప్రొరేటా పద్ధతి డీలిమిటేషన్‌తో రాష్ట్రాల మధ్య అంతరం
- బిల్లుల విషయంలో బీజేపీ, మోడీకి నిజాయితీ లేదు
- నియోజకవర్గాల పునర్విభజనపై అఖిలపక్ష సమావేశాలు, చర్చలు జరపాలి
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**ఢిల్లీ, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** మూడొంతుల మెజారిటీ వస్తే రాజ్యాంగాన్ని మార్చివేయాలని... అన్ని వర్గాల రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ భావిస్తోంది. అందుకే చార్ సౌ పార్ (400 సీట్లకు మించి) నినాదంతో 2024 ఎన్నికలకు వెళ్లారు.. ఆ ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగ మార్పుతో పాటు, రిజర్వేషన్లు తొలగించాలని బీజేపీ భావించింది. ప్రజలు జాగృతమై 240 సీట్లకే బీజేపీని పరిమితం చేశారు. రాజ్యాంగ మార్పు, రిజర్వేషన్ల ఎత్తివేయాలంటే బీజేపీకి 2/3 వంతుల మెజారిటీ కావాలి. ఇప్పుడు మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన, నియోజకవర్గాల పెంపు బిల్లుల ముసుగులో రాజ్యాంగం మార్పు, రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ మరోసారి చేసిన ప్రయత్నాన్ని కాంగ్రెస్ పార్టీ, ఇతర విపక్షాలు కలిసి ఓడించాయని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. బిల్లులు వీగిపోవడం కేవలం కేంద్రంలోని అధికార పార్టీ ఓటమే కాదు బీజేపి చిత్తశుద్ధి కూడా అని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి చిత్తశుద్ధి సరిగా లేనందునే రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయిందన్నారు. పార్లమెంట్‌లో ఓడిపోయింది బీజేపీ ప్రభుత్వ దురుద్దేశమేనన్నారు. ఈ బిల్లులు వీగిపోవడానికి కారణమైన నేతలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సీఎం తెలిపారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో శనివారం మధ్యాహ్నం విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం లోక్ సభలో ఉన్న 543 సీట్లలో

మిగతా2లో...

## అది హైబ్రిడ్ కాదు

# క్రాస్ బ్రీడ్ సిద్ధాంతం



2

- ఇది రాహుల్ గాంధీకి, సోనియా గాంధీకి అర్థమవుతుందో లేదో..?
- డీలిమిటేషన్‌పై రేవంత్ రెడ్డి ప్రతిపాదనపై హరీశ్ రావు సెటైర్లు
- తేజస్వి సూర్య మాటలకు గుండెలు రగిలిపోతున్నాయి..
- మేమే ఉంటే మూతి పగిలే సమాధానం చెప్పేవాళ్లం..
- రేవంత్ రెడ్డి, బీజేపీ మధ్య ఉన్న బడే భాయ్ ఛోటే భాయ్ బంధం మరోసారి బట్టబయలైంది
- తేజస్వి సూర్య వ్యాఖ్యలపై ఇప్పటిదాకా కనీసం స్పందించలేదన్న హరీష్ రావు

# రాజ్యాంగం మార్పు.. రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

1/3 వంతు సీట్లు, రాష్ట్రాల శాసనసభల్లో 1/3 వంతు సీట్లు మహిళలకు రిజర్వేషన్లు కల్పించేలా మహిళా రిజర్వేషన్లపై సోమవారం వరకు కొత్త చట్టాలను రూపొందించి పార్లమెంట్ ముందుకు తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అలా బిల్లు తెస్తే ఇండియా కూటమితో కలిపి 2023 మాదిరిగా ఆ బిల్లుకు తాము మద్దతు ఇస్తామని, సోమవారం బిల్ పాస్ చేసుకొని... మంగళవారం నుంచే ఈ చట్టాన్ని అమలు చేయవచ్చని సీఎం తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజనకు అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేయాలని, నిపుణులతో చర్చించాలని, ప్రతి రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయాలు తెలుసుకోవాలని, ప్రతి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి జాతీయ ఏకాభిప్రాయ సాధనకు కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆయా రాష్ట్రాలతో సంప్రదించి శాసనసభల్లో స్థానాల సంఖ్య పెంచవచ్చని సీఎం అన్నారు. రాజ్యాంగాన్ని మార్చుతానంటే దేశ ప్రజలు ఒప్పుకోరని, దీంతో మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని మేం యోచిస్తే...దానిని కాంగ్రెస్ అడ్డుకుందని తమను బద్నాం చేసే పనిలో మోదీ, బీజేపీ పడ్డాయని సీఎం విమర్శించారు. అందులో భాగంగానే ఆందోళనలు చేపట్టారన్నారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్తశుద్ధి చాటుకోవాలని, సరైన పద్ధతిలో బిల్లులు తయారు చేయాలని సీఎం సూచించారు. పార్లమెంట్‌లో ఓడిపోయింది మోదీ అహంకారం తప్ప మరొకటి కాదన్నారు.కాంగ్రెస్ పార్టీకి దేశం మొదటి ప్రాధాన్యత అని, ఆ తర్వాత ప్రజలు, చివరగా పార్టీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నరేంద్ర మోదీ, బీజేపీకి మాత్రం తొలుత పార్టీ, తర్వాత సొంత విషయాలు, ఆ తర్వాతే దేశమని సీఎం విమర్శించారు. ఉత్తర, దక్షిణాల మధ్య అంతరాలు సృష్టించి అడ్డుగోడలు పెట్టొదని మోదీ, బీజేపీకి సీఎం హితవు పలికారు. దేశంలో దక్షిణాది రాష్ట్రాలు భాగమేనని... దేశంలోనే దక్షిణాది ప్రజలు బతుకుతున్నారని, దేశ సేవలో తాము ఎవరికన్నా తక్కువ కాదని, దేశాన్ని కాపాడుకోవడం తమ బాధ్యత అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహిళా రిజర్వేషన్లపై కాంగ్రెస్, బీజేపీ చిత్తశుద్ధి ఏమిటో తేల్చుకుందామని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. 2011 జనాభా లెక్కలు, ఇతర డేటా ఎన్నికల కమిషన్ దగ్గర ఉన్నాయన్నారు. 2009 లో డీలిమిటేషన్ జరిగిందని, ఆ లెక్కలతో ఆగష్టు 15, 2026 లోపు మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను కల్పించవచ్చని సీఎం అన్నారు. ఆ రిజర్వేషన్లతో ప్రధాన మంత్రి ప్రాతినిధ్యం వహిస్తోన్న ఉత్తరప్రదేశ్‌లో 2027లో జరిగే ఎన్నికల్లో అమలు చేయవచ్చన్నారు. ఆ విధంగా రిజర్వేషన్లు అమలు చేస్తే... తెలంగాణ సీఎంగా తాను బాధ్యత తీసుకొని దక్షిణాది రాష్ట్రాల సీఎంలు స్టాలిన్, పినరయి విజయన్, సిద్ధరామయ్య, చంద్రబాబు నాయుడు, పుదుచ్చేరి సీఎం రంగసామిలతో చర్చలు జరుపుతానని సీఎం తెలిపారు. ఇండియా కూటమి నేతల మద్దతు కూడగతానని చెప్పారు. 2023 లో పాస్ అయిన బిల్లులో సవరణలు చేయాలనుకుంటే ఒక చిన్న మార్పుతో రిజర్వేషన్లు అమలు చేసే అవకాశం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కానీ బీజేపీ ఉద్దేశం రాజ్యాంగం మార్పు, రిజర్వేషన్ల ఎత్తివేయడమేనని, పార్లమెంట్ వేదికగా జరిగిన ఈ తీరును 140 కోట్ల మంది దేశ ప్రజలు చూశారన్నారు.



దేశ భవిష్యత్‌ను, సమగ్రతను బలహీనపర్చేలా దేశ రాజకీయ చిత్రపటాన్నే మార్చే బిల్లును కేంద్ర ప్రభుత్వం శుక్రవారం తీసుకువచ్చిందని... దానిని ప్రతిపక్ష పార్టీలు ఓడించాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతిపక్షాలు అడ్డుకున్నది ప్రమాదకరమైన నియోజకవర్గాల పునర్విభజననే తప్ప మరేం కాదన్నారు. ప్రతిపక్షాలు నిలువరించింది.. ఓడించింది కేంద్ర ప్రభుత్వ ఉద్దేశాన్నేనని సీఎం స్పష్టం చేశారు. బిల్లుల విషయంలో బీజేపీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి నిజాయితీ లేదని సీఎం విమర్శించారు. మహిళా బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేసిందన్నారు. తమకు గంట సమయం ఇస్తే బిల్లును మార్చివేస్తామని అమిత్ షా అన్నారని... సోమవారం వరకు సమయం ఉందని, ప్రస్తుతం ఉన్న 543 సీట్లతోనే బీజేపీ మహిళా బిల్లు తీసుకువస్తే మంగళవారమే పాస్ చేస్తామని తెలిపారు.

బీజేపీ తెచ్చిన డీలిమిటేషన్ దక్షిణాది రాష్ట్రాలు, ఈశాన్య రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాలను రాజకీయంగా దెబ్బతీసే డీలిమిటేషన్ అని, దేశాన్ని... ప్రజాస్వామ్యాన్ని బలహీనపర్చే డీలిమిటేషన్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం విధానాల ఆధారంగా దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పాటించాయని ఫలితంగా ఆయా రాష్ట్రాల్లో జనాభా తగ్గిపోయిందన్నారు. దేశానికి విధేయంగా వ్యవహరించిన దక్షిణాది రాష్ట్రాలను ప్రోత్సహించాల్సింది పోయి జరిమానా విధిస్తామనడం ఏవిధంగా సరైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తల్లిని చంపి... బిడ్డను రక్షించారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర విభజనపై పలుమార్లు ద్వేషం చూపారని.. ఇప్పుడు ఆయన బాటలోనే ఎంపీ తేజస్వీ సూర్య పయనిస్తున్నారని సీఎం మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఆ పార్టీ ఎంపీ లక్ష్మణ్ మోదీ దృష్టిని ఆకర్షించి ప్రమోషన్లు పొందేందుకు ప్రయత్నిస్తున్నారనే తప్ప ప్రజల అభిప్రాయాలను పట్టించుకోవడం లేదని సీఎం విమర్శించారు. తాను సూచించిన విధానం కిషన్ రెడ్డికి నచ్చకపోతే ప్రత్యామ్నాయం ఏమిటో చెప్పాలే తప్ప ఎదురుదాడి చేయడమేమిటని సీఎం ప్రశ్నించారు.

**కాంగ్రెస్‌తోనే మహిళా సాధికారిత...**

మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని ఏ ఒక్కరూ ప్రశ్నించలేరని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అగ్రరాజ్యం అమెరికాలో ఓటు హక్కు కోసం మహిళలు 150 సంవత్సరాలు పోరాడారని, కానీ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే పురుషులతో పాటు మహిళలకు ఓటు హక్కు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. దేశానికి మహిళా రాష్ట్రపతి, ప్రధానమంత్రిలను కాంగ్రెస్ అందించిందని, లోక్‌సభ స్పీకర్‌గా, అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు, ముఖ్యమంత్రులుగా మహిళలను కాంగ్రెస్ పార్టీ చేసిందని సీఎం తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి స్వాతంత్ర్యానికి పూర్వమే మహిళలు అధ్యక్షులుగా ఎన్నికయ్యారని... స్వాతాంత్ర్యనంతరం ఇందిరా గాంధీ, సోనియా గాంధీ అధ్యక్షులుగా సేవలందించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. సోనియా గాంధీ సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పని చేశారని సీఎం తెలిపారు. రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు తీసుకువచ్చారని... ఫలితమే ఇప్పుడు దేశంలో పలు ప్రాంతాల్లో స్థానిక సంస్థల్లో మహిళల ప్రాతినిధ్యం 50 శాతానికి చేరుకుందన్నారు. 1980లో ఏర్పడిన బీజేపీకి ఇప్పటి వరకు 15 మంది అధ్యక్షులైతే అందులో ఒక్కరూ కూడా మహిళ లేరని సీఎం తెలిపారు. అద్వాణీ, మురళీ మనోహర్ జోషి లాంటి వాళ్లు రెండు మూడు సార్లు అధ్యక్షులయ్యారని, కానీ ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదన్నారు. అలాంటి బీజేపీ మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీని ఎలా విమర్శిస్తుందని సీఎం ప్రశ్నించారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, సురేష్ షెట్కార్, బలరాం నాయక్, విప్‌లు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, బుయ్యాని మనోహర్ రెడ్డి, తూడి మేఘా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారత నారీశక్తి ఎదగకుండా అడ్డుకున్నారు

(మొదటి పేజీ తరువాయి)

**బిల్లును అడ్డుకోవటమంటే భ్రూణహత్య చేసినట్లే..!**

మహిళా బిల్లును కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ అడ్డుకున్నాయని, ఆ కుటుంబ పార్టీలు మహిళలను ఎదగనీయవని మోడీ ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలు ఓడించింది బిల్లును కాదని మహిళా శక్తిని అని ప్రధాని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న పాపం వారిని వదిలిపెట్టదన్న మోడీ దేశ మహిళలు అన్ని విషయాలను గమనిస్తూనే ఉన్నారని తెలిపారు. తమ హక్కుల కోసం మహిళలు 40 ఏళ్లుగా పోరాడుతున్నారని, ఈ రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవటమంటే భ్రూణహత్య చేసినట్లే అని ధ్వజమెత్తారు. భారత అభివృద్ధిలో నారీశక్తి వాటా తక్కువేమీ కాదని, ఈ భ్రూణహత్యలో ప్రధాన పాపం కాంగ్రెస్, టీఎంసీ, ఎస్పీ, డీఎంకే, పార్టీలదే అని ఆరోపణలు చేశారు.మహిళలు చట్టసభల్లోకి వస్తే ఎక్కడ తమ స్వార్థ రాజకీయాలకు ముగింపు పలుకుతారోననే భయం ఆయా పార్టీల్లో స్పష్టంగా కనిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రజలను విభజించి పబ్బం గడుపుకునే రాజకీయాలనే కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ విశ్వసిస్తుందని దుయ్యబట్టారు. అందులో భాగంగానే దేశంలో ఉత్తరాదిదక్షిణాది అంటూ లేనిపోని అపోహలు సృష్టించి పదేపదే అబద్ధాలను ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లును అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు చేసిన ఈ ఘోర అవమానం దేశంలోని ప్రతి మహిళ గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతుందని ప్రధాని అన్నారు. ఈనాడు దేశం ఎదుర్కొంటున్న ప్రతి ఒక్క సవాలుకూ, గత కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రతికూల వైఖరే కారణమని విమర్శించారు. తమ సంకల్పం ఎప్పటికీ చెదిరిపోదని ప్రధాని మోడీ అన్నారు.

**మహిళల హక్కును అడ్డుకోవద్దని విపక్ష నేతలకు విజ్ఞప్తి చేశా!..**

మహిళల రిజర్వేషన్ బిల్లుకు సంబంధించి విపక్షాలు అసత్యాలు ప్రచారం చేశాయని ప్రధాని మోడీ పేర్కొన్నారు. కావాలంటే క్రెడిట్ మీరే తీసుకోవాలని, మహిళల హక్కును అడ్డుకోవద్దని విపక్ష నేతలకు విజ్ఞప్తి చేశానని అన్నారు. విపక్షాల తీరుతో మహిళలంతా తీవ్ర దుఃఖంతో ఉన్నారని, అంతేకాకుండా ఇప్పుడు మహిళలు పూర్తిగా తమ వెంటే ఉన్నారని మోడీ తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్, దాని మిత్రపక్షాలకు బుద్ధి చెప్పాలని మహిళలకు సూచించారు. అయితే, దేశంలో 50 శాతం ఉన్న మహిళల హక్కులను తాము గౌరవిస్తామన్నారు. అలాగే, సమాజ్‌వాదీ పార్టీ, లోహియా స్వప్నాలను తుంగలో తొక్కిందన్నారు.

**ప్రతిపక్షాల అసత్య ప్రచారం..**

డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు అసత్యాలు ప్రచారం చేశాయని మోడీ అన్నారు. డీలిమిటేషన్ వల్ల ఏ రాష్ట్రానికి నష్టం జరగదని తాను స్పష్టంగా చెప్పానని, అన్ని రాష్ట్రాలకు లోక్‌సభలో ప్రాతినిధ్యం పెరుగుతుందని హామీ ఇచ్చానని గుర్తు చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందితే అన్ని రాష్ట్రాల్లో సీట్లు పెరిగేవని అన్న ప్రధాని సీట్లు పెరిగితే కాంగ్రెస్ టీఎంసీ, ఎస్పీ వంటి అన్ని పార్టీలకు ప్రయోజనంగానే ఉండేదని తెలిపారు.

## డీలిమిటేషన్‌పై ప్రత్యామ్నాయ సూచనలు భేష్

**ఢిల్లీ :** నియోజకవర్గాల పునర్విభజన ప్రతిపాదనలకు సంబంధించి బీజేపీ విధానంలో లోపాలను ప్రజల ముందుంచడంతో పాటు ప్రత్యామ్నాయ సూచనలు చేసి దక్షిణాది రాష్ట్రాల ఐక్యతకు కృషి చేసినందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అభినందించారు. ఢిల్లీలో కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం కలిశారు. ఈ సందర్భంగా దక్షిణ భారత దేశంతో పాటు ఈశాన్య రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాలను బలహీనపరిచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రజాస్వామ్య విరుద్ధ రాజ్యాంగ సవరణను అడ్డుకోవడం.... దేశ భవిష్యత్తును కాపాడేందుకు ప్రతిపక్ష శక్తులను ఏకతాటిపైకి తీసుకురావడంలో విపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలకు మద్దతుగా నిలిచినందుకు తెలంగాణ ప్రజల తరపున ప్రియాంక గాంధీకి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే ఏకగ్రీవంగా ఆమోదం పొందిన మహిళా బిల్లుతో సంబంధం లేకుండా, మహిళా సాధికారత పేరుతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి, అనవసరమైన డీలిమిటేషన్ అజెండాను ముందుకు తీసుకువచ్చారని ఈ సందర్భంగా ప్రియాంక గాంధీ సీఎంతో అన్నారు.

## ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలి

**మంథని, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** రైతు భరోసా విడుదల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం మంథని పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంథని, రామగిరి, కమాన్పూర్, ముత్తారం.పాలకుర్తి మండలాల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఐటి మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. సోమవారం కాటారంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రైతు భరోసా విడుదల కార్యక్రమం ఏర్పాట్లపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనమల రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో, ఐటి మంత్రి శ్రీధర్ బాబు, మంత్రివర్గ సహచరులు రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొననున్నారు. రైతు భరోసా పథకం రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. సోమవారం జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు హాజరయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి శ్రీధర్ బాబు దిశానిర్దేశం చేశారు. అలాగే కార్యక్రమం సజావుగా జరిగేలా బాధ్యతలు కేటాయించి, ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో మంథని, రామగిరి, కమాన్పూర్, ముత్తారం పాలకుర్తి మండలాల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ చారిత్రక తప్పిందం చేసింది

**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** మహిళా రిజర్వేషన్‌బిల్లును అడ్డుకోవడం కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు చేసిన చారిత్రక తప్పిదమని, ఆ పార్టీలు మహిళాద్రోహులుగా నిలిచిపోతాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. శనివారం ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో మీడియాతో మాట్లాడుతూ అసలు బిల్లును ఎందుకు వ్యతిరేకిస్తున్నారో ప్రజలకు చెప్పలేకపోయారు. బిల్లుపెట్టక ముందు దక్షిణాదికి అన్యాయమని విమర్శలు చేశారు. బిల్లు పెట్టిన తర్వాత ఎంపీ, అసెంబ్లీ స్థానాలను పెంచుకునే విధంగా కుట్ర అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 50 శాతం సీట్లు పెంచుకోవాలనే విషయాన్ని కేంద్రం స్పష్టంగా చెప్పిందన్నారు. కాంగ్రెస్ చరిత్రలో మహిళాబిల్లును అడ్డుకోవడం ఏడుసార్లు జరిగిందన్నారు. మోడీ ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలకు మేలు జరిగేలా ప్రయత్నిస్తే ఈ బంగారు అవకాశాన్ని అడ్డుకున్నారు. కేంద్రంపై ఉన్న ద్వేషాన్ని దేశంలోని మహిళలు , దక్షిణాది మీద చూపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరుసగా మూడు ఎన్నికల్లో ఓడిపోయామన్న బాధలో, అనేక రాష్ట్రాల్లో 100 సార్లు ఎన్నికల్లో ఓడిపోయామన్న నిరాశ, నిస్పృహలతో కాంగ్రెస్‌వ్యవహరిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్ తెలంగాణకు జరిగే లాభం వారు అడ్డుకున్నారు. రాహుల్ గాంధీ అవలంబిస్తున్న విధానం, ఆయన చేస్తున్నటువంటి ప్రకటనలు పూర్తిగా దేశ వ్యతిరేకంగా ఉన్నాయి. రోజు రోజుకూ కుంగిపోతున్న రాహుల్ గాంధీ నుంచి ఇంతకంటే గొప్పగా దేశ ప్రజలు ఏమీ ఆశించకూడదని మరోసారి నిరూపితమైందన్నారు.బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నాయకుడిగా ఉండి దేశ వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మన సైనికులు చేపట్టిన సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్ ను అవహేళన చేసే విధంగా రాహుల్ మాట్లాడారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో మార్గదర్శకుడు, అత్యంత సన్నిహితుడైన అసదుద్దీన్ ఒవైసీ కళ్లలో ఆనందం చూసేందుకు రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ఈ బిల్లును అడ్డుకున్నారు. 30 కోట్ల మంది దక్షిణాది ప్రజల ఆకాంక్షలకు అన్యాయం జరిగింది. ఒవైసీ కళ్లలో ఆనందం చూసేందుకు 70 కోట్ల మంది కళ్లలో మట్టికొడతారా అని నిలదీశారు. చట్టసభల్లోకి వెళ్లాలనే మహిళల భవిష్యత్తును అంధకారం చేశారు. బీజేపీకి మహిళా అధ్యక్షుడిని చేశారా అని రేవంత్ రెడ్డి ప్రశ్నలకు తలాతోకా లేదు. బీజేపీని పార్లమెంటులో ఓడించిన ప్రజాక్షేత్రంలో గెలుస్తున్నామన్నారు. కాంగ్రెస్‌ను గ్రామపంచాయతీ ఎన్నికలనుంచి రాష్ట్రపతి ఎన్నికల వరకు ప్రతిచోటా ఓడిస్తున్నాం. భవిష్యత్తులో కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించి నామ రూపాలు లేకుండా చేస్తామన్నారు. దక్షిణాది ప్రజలకు జవాబుచెప్పాల్సిన బాధ్యత రాహుల్ గాంధీదే అన్నారు. దక్షిణాదిలో ఊరూరా, వాడవాడలా బీజేపీ జెండా ఎగురవేస్తాం. అన్ని రాష్ట్రాలకు సమన్యాయం చేసి పార్టీ బలోపేతం చేస్తామన్నారు. దక్షిణాదికి అన్నిరకాలుగా సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులను నిష్పక్షపాతంగా అందిస్తున్నాం. ఏడు స్పీడ్ ఎలివేటెడ్ రైల్వే కారిడార్లు ఇస్తే ఇందులో 3 ప్రాజెక్టులు తెలంగాణకు ఇచ్చామన్నారు.

## ఉద్యమకారులకు ఇంటి స్థలాలు ఇవ్వాల్సిందే

**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే కాంగ్రెస్ నేతలు ప్రజల్లో తిరిగే పరిస్థితి ఉండదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. వారికి ఇస్తామనన్న భూమి, పెన్షన్ సహా ఇతర హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వచ్చి 12 ఏళ్లు గడిచిన తర్వాత కూడా ఇంకా ఉద్యమకారులు తమ డిమాండ్ల సాధన కోసం చలో సెక్రటేరియట్ కు వెళ్లడం, పోలీసులు వారిని అరెస్ట్ చేసి నిర్బంధించే పరిస్థితి రావడం దురదృష్టమన్నారు. రాష్ట్ర సాధనలో ముందున్న ఉద్యమకారులకు కాంగ్రెస్, బీఆర్ఎస్ లో సరైన గౌరవం దక్కలేదన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చాలన్నారు. శనివారం పోలీసుల నిర్బంధంలో ఉన్న 600 మంది ఉద్యమకారులను విడిపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ చలో సెక్రటేరియట్ కు బయల్దేరారు. పోలీసులు వారిని అడ్డుకొని మెహదీపట్నం, నాంపల్లి, పంజాగుట్ట సహా వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఠాణాలో పోలీసుల నిర్బంధంలో ఉన్న ఉద్యమకారులకు ఆమె సంఘీభావం ప్రకటించారు. అరెస్ట్ చేసిన వారందరినీ విడిచిపెట్టే వరకు తాను పోలీస్ స్టేషన్ నుంచి వెళ్లేది లేదని అక్కడే బైఠాయించారు. పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడి అరెస్ట్ చేసిన ఉద్యమకారులందరినీ విడిపించారు.

**ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు..**

అనంతరం కవిత మాట్లాడుతూ అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లతో పాటు అమరవీరుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు.

## తమిళనాడులో డీఎంకే కూటమిదే అధికారం

**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** తమిళనాడు సీఎం, డీఎంకే అధినేత స్టాలిన్ నాయకత్వంలోని కూటమి తమిళనాడులో తిరిగి మంచి మెజారిటీతో అధికారంలోకి రాబోతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆయన తమిళనాడు రాష్ట్రంలోని రాణిపేట జిల్లా షోలింగేర్ సర్కిల్ సమీపంలోని పండియా నల్లుర్ లో ఏర్పాటుచేసిన లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సభలో పాల్గొన్నారు. సభ ఏర్పాట్లకు ముందు రాణి పేట జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో భట్టి విక్రమార్క ప్రసంగించారు. లౌకిక వాదాన్ని బలోపేతం చేయడంలో సంరక్షించడంలో తమిళనాడు ప్రజలు ముందుంటారని, వీరగడ్డకు, ఆత్మగౌరవానికి తమిళనాడు మారుపేరు అని భట్టి విక్రమార్క అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని తపించే ఒక సామాన్య కార్యకర్తగా మీ అందరి ముందుకు వచ్చానని, తమిళనాడు అంటే కేవలం ఒక రాష్ట్రం కాదు అదొక సిద్ధాంతమని, పెరియార్,



అన్నాదురై, కలైంజర్ కరుణానిధి వంటి గొప్ప నేతలు ఇక్కడ సామాజిక న్యాయానికి పునాది వేశారని ఆయన గుర్తు చేశారు. ఢిల్లీ పీఠంపై కూర్చున్న పెద్దలు తమిళనాడు సంస్కృతిని, భాషను, హక్కులను కాల రాయాలని చూస్తున్నారని, వారిని ఎదుర్కోవాలంటే సెక్యులర్ శక్తుల ఐక్యత అవసరమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సీఎం స్టాలిన్ నాయకత్వంలో తమిళనాడు అభివృద్ధి పథంలోకి దూసుకుపోతోందని, రాహుల్ గాంధీ ప్రేమ సందేశం, స్టాలిన్ అభివృద్ధి నినాదం ఒకటయ్యాయి.. డీఎంకే కూటమి విజయం కేవలం తమిళనాడుకే కాదు దేశానికి దిక్సూచిగా మారబోతుందని అన్నారు. తెలంగాణలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి చూపించామని భట్టి విక్రమార్క వివరించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ డీఎంకే కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని, తమిళ ప్రజలు వేసే ఓటు కేవలం ఒక గుర్తుపై వేసే ముద్ర కాదని, విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా వేసే ఓటు..నియంతృత్వానికి వ్యతిరేకంగా వినిపించే ప్రజాస్వామ్య గొంతుక అని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మరోసారి తమిళనాడు తన ఆత్మ గౌరవాన్ని చాటుకోవాలని, ఇక్కడ విద్వేషానికి చోటు లేదు కేవలం ప్రేమ, సమధర్మానికి మాత్రమే చోటు ఉందని నిరూపించాలని భట్టి పిలుపు ఇచ్చారు.

## అది హైబ్రిడ్ కాదు క్రాస్ బ్రీడ్ సిద్ధాంతం

**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** రాజకీయ విలువలున్న సీనియర్ నేత జీవన్ రెడ్డి చేరికతో ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ కు మరింత బలం చేకూరుతుందని మాజీ మంత్రి, పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు. జీవన్ రెడ్డి ఈ నెల 20వ తేదీన కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఇవాళ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు జగిత్యాలలో హరీశ్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ నెల 20న జగిత్యాలలో జరగబోయే బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం జగిత్యాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలకు ఒక స్పష్టమైన క్లారిటీ వచ్చేసిందని 'రేవంత్ రెడ్డి పోవాలి, కేసీఆర్ రావాలి' అని ప్రజలు బలంగా కోరుకుంటున్నారు అనడానికి జీవన్ రెడ్డి చేరిక ఒక సజీవ సాక్ష్యం అన్నారు.

**తేజస్వి సూర్య మాటలకు గుండెలు రగిలిపోతున్నాయి..**

శుక్రవారం పార్లమెంటులో జరిగిన రెండు పరిణామాలు తెలంగాణ సమాజాన్ని తీవ్రంగా కలచివేశాయని హరీశ్ రావు అన్నారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ ఏర్పాటును ఇండియా పాకిస్తాన్ విభజనతో పోల్చడం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని తీవ్రంగా దెబ్బతీయడమేనన్నారు. ఆయన తన వ్యాఖ్యల పట్ల బేషరతుగా క్షమాపణలు చెప్పాల్సింది పోయి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆ వ్యాఖ్యలను వెనుకేసుకొచ్చే ప్రయత్నం చేయడం అత్యంత దుర్మార్గం అని మండిపడ్డారు. తేజస్వి సూర్య మాట్లాడిన మాటలు చూస్తుంటే తెలంగాణ ప్రజల గుండెలు రగిలిపోతున్నాయని కేసీఆర్ నాయకత్వంలో సకల జనులు పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కించపరుస్తారా? అని నిలదీశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం, లోక్‌సభ, రాజ్యసభలో బిల్లులు పాసై, రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా ప్రజాస్వామిక పద్ధతిలో తెలంగాణ ఏర్పడిందని గుర్తు చేశారు.

**మేమే ఉంటే మూతి పగిలే సమాధానం చెప్పేవాళ్లం..**

కనీస అవగాహన లేకుండా తెలంగాణపై, ఉద్యమంపై బీజేపీ నేతలు విషం చిమ్ముతున్నారని ఒక ఎంపీ తప్పు మాట్లాడితే ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం దాన్ని ఖండించాల్సింది పోయి సమర్థించడం దారుణం అన్నారు. బీజేపీ తక్షణమే తేజస్వి వ్యాఖ్యలపై బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేదంటే తెలంగాణ మనోభావాలను దెబ్బతీసిన పార్టీగా బీజేపీ మిగిలిపోతుందన్నారు. నిన్నటి లోక్‌సభ సమావేశాల్లో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు స్పష్టంగా కనిపించిందని మన ఎంపీలు సభలో ఉండి ఉంటే తేజస్వికి తెలంగాణ బిడ్డల తరఫున దీటైన, మూతి పగిలే సమాధానం చెప్పేవాళ్లం అన్నారు. మన రాష్ట్రం నుంచి 8 మంది కాంగ్రెస్, 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా పెదవులు మూసుకొని మౌనంగా కూర్చున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తుంటే ప్రశ్నించాల్సిన బాధ్యత మీపై లేదా? అని నిలదీశారు.

**కార్యకర్తలకు కొట్లాటలు.. మీకు విందులా?..**

అదే రాజ్యసభలో ఉన్న ముగ్గురు బీఆర్ఎస్ ఎంపీలు మాత్రం ప్రాజెక్టులపై అవాకులు చవాకులు పేలిన కేంద్ర జల వనరుల మంత్రికి దీటైన సమాధానం ఇచ్చారని స్పీకర్‌ను కలిసి ఆధారాలు చూపించి రికార్డులను సైతం సవరించారన్నారు. రేవంత్ రెడ్డి, బీజేపీ మధ్య ఉన్న బడే భాయ్ ఛోటే భాయ్ బంధం మరోసారి బట్టబయలైందని దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకుల ఇళ్లను ముట్టడించాలని బీజేపీ పిలుపునిస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం ఢిల్లీలో బీజేపీ కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ ఇంటికి భోజనానికి వెళ్లారని విమర్శించారు. కార్యకర్తలేమో కొట్లాడుకోవాలి.. మీరేమో విందులు చేసుకోవాలా? అని నిలదీసారు.

**హైబ్రిడ్ విధానం ఏంటో ఇవాళ స్పష్టమైంది..**

డీలిమిటేషన్‌పై రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన హైబ్రిడ్ విధానం ఏంటో ఇవాళ స్పష్టమైందని అది హైబ్రిడ్ కాదు క్రాస్ బ్రీడ్ అని సెటైర్ వేశారు. ఈ క్రాస్ బ్రీడ్ సిద్ధాంతం రాహుల్ గాంధీకి, సోనియా గాంధీకి అర్థమవుతుందో లేదో అని ఎద్దేవా చేశారు. బడే భాయ్‌కి భయపడే తెలంగాణను అవమానించిన తేజస్వి సూర్య వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటిదాకా కనీసం స్పందించలేదన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో బీజేపీ, కాంగ్రెస్ పార్లమెంటులో కొట్లాడినట్లు నాటకాలు ఆడుతూ మహిళలకు తీరని ద్రోహం చేశాయని మహిళా బిల్లుకు నిజంగా చట్టబద్ధత కల్పించాలనుకుంటే దాన్ని డీలిమిటేషన్ ప్రక్రియతో ఎందుకు ముడిపెట్టారని ప్రశ్నించారు. బీజేపీకి పార్లమెంటులో 2/3 మెజార్టీ లేదని, 68 సీట్లు తక్కువ ఉన్నాయని ఆ పార్టీకి స్పష్టంగా తెలుసు. కేవలం రాజకీయాల కోసమే, ఎటువంటి చిత్తశుద్ధి లేకుండానే మహిళా బిల్లును తీసుకొచ్చారన్నారు. మహిళా రిజర్వేషన్లపై బీఆర్ఎస్ చిత్తశుద్ధి ఏనాడో నిరూపితమైందని కేసీఆర్ నాయకత్వంలో మొదటి తెలంగాణ శాసనసభలోనే మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన ఘనత మా పార్టీదేనన్నారు.

## రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ డిజిటల్ హెల్త్ కార్డు

**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** రాష్ట్రంలో ప్రతి పౌరుడికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ తయారు చేసి, కార్డులు అందించబోతున్నామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఫలితంగా మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. డయాబెటీస్, హైపర్ టెన్షన్, గుండె జబ్బులు, కిడ్నీ జబ్బుల వంటి నాన్ కమ్యునికెబుల్ డిసీజ్‌లు ప్రజారోగ్యానికి పెద్ద సవాలుగా మారాయని ఆయన పేర్కొన్నారు. జీవనశైలిలో వచ్చిన మార్పుల వల్ల కిడ్నీలు దెబ్బతిని ఎంతో మంది రోగులుగా మారుతున్నారని తెలిపారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉందని వెల్లడించారు. ఈ నాన్ కమ్యునికెబుల్ డిసీజ్‌లను ఎదుర్కొనేందుకు ప్రజా ఆరోగ్య వ్యవస్థను సిద్ధం చేస్తున్నామని అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని మైండ్ స్పేస్‌లో సొసైటీ ఆఫ్ ద రెనల్ న్యూట్రీషన్ అండ్ మెటబాలిజం వార్షిక సదస్సును ఆరోగ్యశాఖ ప్రారంభించారు. వ్యాధి నివారణపై అవగాహన, ఎర్లీ స్టేజ్‌లోనే వ్యాధుల గుర్తింపు, ట్రీట్‌మెంట్, రిహాబిలిటేషన్ వరకూ సమగ్రంగా ఆరోగ్య వ్యవస్థను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రతి జిల్లాలో ఎన్సీడీ క్లినిక్స్ ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాల్లోనే కీమో థెరపీ అందించేలా అన్ని జిల్లా కేంద్రాల్లో డే కేర్ కేన్సర్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రీజనల్ రిఫరల్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 46 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలకు 30 రకాల ఉచిత పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో సీరమ్ క్రియాటినిన్ పరీక్ష కూడా ఉందని... కిడ్నీ వ్యాధిని ప్రాథమిక దశకో గుర్తించేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు.

**డయాలసిస్ సేవల కోసం ఏటా రూ.220 కోట్ల ఖర్చు..**

గత సంవత్సరం 16 కొత్త డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో మొత్తం సెంటర్ల సంఖ్య 102కు చేరిందని... ప్రతి రోగి 20 నుంచి 25 నిమిషాల్లో డయాలసిస్ కేంద్రానికి చేరుకునేలా లక్ష్యంగా పెట్టుకుని 416 బెడ్ల కెపాసిటీతో మరో 79 డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో డయాలసిస్ సేవల కోసం ఏటా సర్కారు రూ.220 కోట్లను ఖర్చు చేస్తోందన్నారు. అవయవ దానంలో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. జీవనదాన్ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు వేలాది అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు జరిగాయి, అందులో 2,700 కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్లు ఉన్నాయన్నారు. గతేడాది తోట చట్టం అడాప్ట్ చేసుకున్నామని... ఫలితంగా గ్రాండ్ పేరెంట్స్ కూడా కిడ్నీ దానం చేసే అవకాశాన్ని కల్పించామన్నారు. బ్రెయిన్ డెత్ ధృవీకరణ విధానాన్ని సరళీకరించి అవయవ దానాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను కూడా ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని 6 ప్రభుత్వ జనరల్ హాస్పిటల్స్‌లో ఆర్గాన్ రిట్రైవల్ సెంటర్స్ ఏర్పాటు చేస్తున్నామని... వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, టిమ్స్ సనత్‌నగర్‌లో అత్యాధునిక అవయవ మార్పిడి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.








## మారేపల్లి కస్తూర్బా విద్యార్థినులు..

# చదువుల్లో ఆణిముత్యాలు

**మారేపల్లి కస్తూర్బా విద్యార్థినుల విజయం.. జిల్లాస్థాయిలో గుర్తింపు**

- టాప్ ర్యాంకులతో మారేపల్లి కస్తూర్బా విద్యార్థినుల జోష్
- వికారాబాద్ జిల్లా కేజీబీవిల్లో టాపర్ గా నిలిచిన మారేపల్లి కస్తూర్బా విద్యార్థిని సి.కీర్తన ఎంపీహెచ్ డబ్ల్యూ ఫస్టియర్ లో 100% శాతం ఉత్తీర్ణత
- పలు విభాగాల్లో మెరుగైన ఫలితాలు.. టాపర్లుగా మెరిసిన విద్యార్థినులు
- టాపర్లను ఘనంగా సన్మానించిన మారేపల్లి కస్తూర్బా బాలికల కళాశాల ఎస్ఓ రాజేశ్వరి, కళాశాల అధ్యాపక బృందం

**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్షల ఫలితాల్లో పెద్దేముల్ మండలం మారేపల్లి కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల విద్యార్థినులు మరోసారి తమ ప్రతిభను నిరూపిస్తూ అద్భుత విజయాన్ని సాధించారు. పలు కోర్సుల్లో ఉన్నత ఉత్తీర్ణత శాతాలు నమోదు చేస్తూ వికారాబాద్ జిల్లా స్థాయిలో కళాశాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చారు. ముఖ్యంగా ఇంటర్ ఫలితాల్లో విద్యార్థినులు భారీ సంఖ్యలో ఉత్తీర్ణత సాధించగా,ముఖ్యంగా ఎంపీహెచ్‌డబ్ల్యూ ఫస్ట్ ఇయర్‌లో 37 మందికి 37 మంది పాస్ అయి 100% ఉత్తీర్ణత సాధించడం విశేషం.ఎంపీహెచ్‌డబ్ల్యూ సెకండ్ ఇయర్‌లో 30 మందిలో 27 మంది ఉత్తీర్ణులై 90% ఫలితాన్ని నమోదు చేశారు.అలాగే సీఈసీ ఫస్ట్ ఇయర్‌లో 30 మందిలో 22 మంది (73%),సీఈసీ సెకండ్ ఇయర్‌లో 24 మందిలో 21 మంది (87.5%) ఉత్తీర్ణత సాధించి మంచి ఫలితాలను అందుకున్నారు.

**టాపర్లుగా మెరిసిన విద్యార్థినులు**

ఇంటర్ ఫలితాల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థినులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఎంపీహెచ్‌డబ్ల్యూ ఫస్ట్ ఇయర్‌లో ఎల్.భార్గవి 500 మార్కులకు 482 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవగా, కే.మాధురి 481 మార్కులతో ద్వితీయ స్థానం పొందింది.ఎంపీహెచ్‌డబ్ల్యూ సెకండ్ ఇయర్‌లో సి.కీర్తన 1000 మార్కులకు 987 మార్కులు సాధించి వికారాబాద్ జిల్లా కేజీబీవిల్లోనే టాపర్‌గా నిలవడం విశేషం.టి.మంజుల 967 మార్కులతో రెండో స్థానం సాధించింది.సీఈసీ ఫస్ట్ ఇయర్‌లో ఎస్.జ్యోతి 465 మార్కులతో టాపర్‌గా నిలవగా,మమత 455 మార్కులతో రెండో స్థానంలో నిలిచింది.సీఈసీ సెకండ్ ఇయర్‌లో ఆర్.రాధిక 928 మార్కులు సాధించి మొదటి స్థానాన్ని దక్కించుకుంది.

**విద్యార్థినుల విజయానికి కళాశాల అభినందనలు**

ఈ సందర్భంగా టాపర్లుగా నిలిచిన విద్యార్థినులను కళాశాల ఎస్ఓ రాజేశ్వరి,అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.కష్టపడి చదివితే విజయాలు తప్పకుండా సాధ్యమని విద్యార్థినులు మరోసారి నిరూపించారని ఎస్ఓ రాజేశ్వరి పేర్కొన్నారు.అనంతరం టాపర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

**వికారాబాద్ జిల్లాలో నిలిచిన మారేపల్లి కస్తూర్బా ప్రతిష్ట**

మారేపల్లి కస్తూర్బా బాలికల కళాశాల విద్యార్థినులు సాధించిన ఈ విజయాలు గ్రామీణ ప్రాంత బాలికల ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తూ, భవిష్యత్‌లో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు వారికి ప్రేరణగా నిలుస్తున్నాయి.



## కేసారం గ్రామంలో నీటి సమస్యకు

# శాశ్వత పరిష్కారం

### సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య కృషికి ప్రజల ప్రశంసల వెల్లువ

**మోమిన్ పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** గ్రామాభివృద్ధి పట్ల అంకితభావంతో పనిచేస్తున్న కేసారం గ్రామ సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య మరో మంచి కార్యక్రమాన్ని చేపట్టి గ్రామ ప్రజల ప్రశంసలు అందుకున్నారు. గ్రామంలోని 10వ వార్డులో కొత్త బోర్ వేయించడంతో సమృద్ధిగా నీరు రావడంతో ఆ ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కొంతకాలంగా ఎదురవుతున్న తాగునీటి సమస్యను గుర్తించిన సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య,వెంటనే చర్యలు తీసుకుని బోర్ ఏర్పాటు చేయించారు.బోర్ ద్వారా సమృద్ధిగా నీరు రావడంతో స్థానికులకు పెద్ద ఉపశమనం లభించింది. కొత్త సర్పంచ్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి గ్రామంలో ఎక్కడా నీటి కొరత లేకుండా చూసుకుంటూ ప్రజల అవసరాలను తీర్చడం పట్ల ఆయన చూపుతున్న శ్రద్ధకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ..సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నారు.నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం చాలా గొప్ప విషయం"అంటూ ప్రశంసల వర్షం కురిపించారు.ఈ కార్యక్రమంలో అబ్బాస్ ఉప సర్పంచ్ మంజుల, వార్డు సభ్యులు సాయన్న, మానెమ్మ,అనిత, అశోక్, ఫయాజ్, ఇఫాయత్,సుభాష్, అంజయ్య, కవితతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి పట్ల చూపుతున్న చొరవతో సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య మరిన్ని మంచి పనులు చేపట్టి కేసారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## బిఎల్ఆర్ ఆధ్వర్యంలో పెరుగన్నం పంపిణీ



**మిర్యాలగూడ, స్నేహిత ఎక్స్‌ప్రెస్ :** మిర్యాలగూడ పట్టణంలో మున్సిపల్ కాంప్లెక్స్, ప్రభుత్వ హాస్పిటల్ ప్రాంతాలలో బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ప్రతిరోజు మధ్యాహ్నం 3 వేల మందికి ఉచిత పెరుగన్నం పంపిణీ కార్యక్రమాన్ని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, వేసవి కాలంలో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణానికి విచ్చేసే ప్రజలకు, రైతులకు, ఉపసమనం కోసం పెరుగన్నం రోజూ దాదాపు 3 వేల మందికి పంపిణీ చేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం జూన్ 2వ తేదీ వరకు కొనసాగుతుంది అని చెప్పారు. అనునిత్యం మిర్యాలగూడ పట్టణానికి వివిధ దూర ప్రాంతాల నుంచి వచ్చే వారి వేసవి వేసవిలో ఆకలి తీర్చే పెరుగన్నం చాలా సంతృప్తిని ఇచ్చిందని పలువురు ప్రయాణికులు, ప్రజలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దేశిడి శ్రీలేఖ శేఖర్ రెడ్డి , షేక్ అబ్దుల్లా, నాయకులు చెక్క రాజేంద్ర ప్రసాద్, గుంటూరు శేఖర్ , కార్యకర్తలు పాల్గొన్నారు.



మిర్యాలగూడలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంఘాల నేతలు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించి భారత రాజ్యాంగాన్ని బహుకరించిన బహుజన సంఘాలు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి వైద్యం చెయ్యడమే

# రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం చేసేందుకు కృషి మాజీ చైర్మన్ ఎండి తన్వీర్
- మెరుగైన చికిత్స కోసం 2 లక్షల 50 వెయ్యిల ఎల్ఓసి అందజేత

**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** అర్హులైన ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, నిరుపేద కుటుంబంలో ఎవరైనా అనారోగ్యానికి గురై వైద్యం కోసం ప్రభుత్వాన్ని సంప్రదిస్తే అవసరాన్ని బట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఓసి నీ మంజూరు చేస్తుందని రాష్ట్ర మాజీ ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ అన్నారు. సంగారెడ్డి జిల్లా శాసన సభ పరిది పట్టణంలోని శాంతినగర్ వార్డుకి చెందిన జగదీష్‌కు తెలంగాణా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు సిలారపు దామోదర్ రాజానర్సింహా సిఫరసుతో మంజూరైనా 2లక్షల 50 వెయ్యిల రూపాలయల విలువగల ఎల్ఓసి చెక్కును రాష్ట్ర మాజీ చైర్మన్ తన్వీర్ బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నిరుపేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చెయ్యడంతో పాటు రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. (ఎల్ఓసినీ) అందుకున్న లబ్ధిదారుడు జగదీష్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి దామోదర్ రాజానర్సింహా, ఎంపీ సురేష్ షేట్కార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతల్ ఘాట్ ఏక్బాల్,లకుమల జనార్దన్ శేఖపూర్, మొయిజ్ లష్కరి,బాలరాజు, లబ్ధిదారుడు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు గణాంకాలతో

# మాలల అస్తిత్వానికి ముప్పు

**పెద్దేముల్ మండల మాల మహానాడు అధ్యక్షులు అంజయ్య**



**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన కుల గణన నివేదిక పూర్తిగా తప్పుల తడకగా ఉందని,ఇది మాల సామాజిక వర్గ అస్తిత్వాన్ని దెబ్బతీసే విధంగా ఉందని పెద్దేముల్ మండల మాల మహానాడు అధ్యక్షులు అంజయ్య తీవ్రంగా విమర్శించారు.ఈ మేరకు శనివారం ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా పెద్దేముల్ మండల మాల మహానాడు అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ..2011 జనాభా లెక్కల ప్రకారం మాలలు మరియు వారి ఉపకులాల జనాభా గణనలో స్పష్టత లేకుండా ప్రస్తుతం ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల్లో భారీ తేడాలు ఉన్నాయని తెలిపారు.గతంలో మాలల జనాభా 15 లక్షల పైగా చూపించగా, తాజా సర్వేలో దాన్ని సుమారు 14.6 లక్షలకు తగ్గించడం అనుమానాస్పదమని అన్నారు. సాధారణంగా జనాభా పెరగాల్సిన సమయంలో తగ్గించడం వెనుక ఉద్దేశపూర్వక చర్యలు ఉన్నాయని ఆరోపించారు.

**ఉపకులాల వేరుచేయడం వల్ల సామాజిక బలం**

దెబ్బతినే ప్రమాదం మాలలకు అనుబంధంగా ఉన్న బేడా బుడగ జంగాలు,మాల సాలె, నేతకాని, మహర్, మదాసి, మాల దాసరి, బేగరి వంటి 26 ఉపకులాలను వేరు చేసి చూపించడం ద్వారా మాలల సామాజిక బలం తగ్గించే కుట్ర జరుగుతోందని అంజయ్య విమర్శించారు.

**సర్వే నిర్వహణలో నిర్లక్ష్యం**

అనేక గ్రామాల్లో ఎన్యుమరేటర్లు సరైన విధంగా సర్వే చేయలేదని,చాలా కుటుంబాలను పరిగణలోకి తీసుకోకుండా డేటా ఎంట్రీ సెంటర్లలోనే తప్పుడు వివరాలు నమోదు చేశారని ఆరోపించారు. ప్రతిపక్షాలు కోరినప్పటికీ పునఃసర్వేకు అవకాశం ఇవ్వకపోవడం గమనార్హమని పేర్కొన్నారు.

**రాజకీయ వివక్ష ఆరోపణలు**

కొన్ని సామాజిక వర్గాల జనాభాను పెంచి చూపుతూ, మాలల జనాభాను తగ్గించడం వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయని అంజయ్య అన్నారు.ఇది విద్య, ఉద్యోగ అవకాశాలపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్**

ప్రభుత్వం వెంటనే ఈ నివేదికను వెనక్కి తీసుకుని, పారదర్శకంగా పునఃగణన చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

**భవిష్యత్ కార్యాచరణపై పిలుపు**

రాబోయే కేంద్ర జనగణనలో మాలలు చురుకుగా పాల్గొని తమ కులాన్ని స్పష్టంగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. "మాలల హక్కులను కాపాడే వరకు పోరాటం ఆగదు" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మల్లేశం, శ్రీనివాస్, రామాకాంత్, బలరాం,బందప్ప, రాములు,రాజు తదితరులు పాల్గొన్నారు.

# కష్టాల మధ్య క్రీడా కిరీటం – నిహారిక విజయం

- బండమీదిపల్లి బిడ్డ నిహారికకు జాతీయస్థాయిలో షూటింగ్ బాల్ లో బ్రాంజ్ మెడల్
- తాండూరు పట్టణంలో ఘన సన్మానం
- తిరుపతిలో షూటింగ్ బాల్ లో మెరిసిన తెలంగాణ క్రీడాకారిణి నిహారిక
- చిన్నగ్రామం నుంచి జాతీయ వేదిక దాక ఎదిగిన నిహారిక ప్రయాణం
- గ్రామీణ విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిన నిహారిక
- భవిష్యత్తులో క్రీడల్లో మరింత రాణించేలా ప్రోత్సహిస్తా- నిహారిక తండ్రి మున్నూరు నర్సింహులు



**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండలం బండమీదిపల్లి గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన బాలిక జాతీయస్థాయిలో ప్రతిభ చాటింది.పెద్దేముల్ మండలం బండమీదిపల్లి గ్రామానికి చెందిన మున్నూరు నర్సింహులుమంజుల దంపతుల ఏకైక కుమార్తె ఎం.నిహారిక గొట్లపల్లి మోడల్ స్కూల్లో 10వ తరగతి చదువుతూ క్రీడల్లో అసాధరణ ప్రతిభ కనబరుస్తోంది.గత నెల తాండూరు పట్టణంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికల షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొని తన ప్రతిభను ప్రదర్శించిన ఎం.నిహారిక,జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది.అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతిలో జరిగిన సౌత్ జోన్ జాతీయస్థాయి జూనియర్ బాలికల షూటింగ్ బాల్ పోటీలలో తెలంగాణ జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించి అద్భుత ప్రదర్శన కనబరిచింది.ఈ పోటీలలో ఆమె బ్రాంజ్ పతకాన్ని సాధించి రాష్ట్రానికి గౌరవం తీసుకొచ్చింది. ఇదిలా ఉండగా శుక్రవారం తాండూరు పట్టణంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ బి.గోపాలం, వికారాబాద్ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాములు (పీఈటీ)లు ఎం.నిహారికను ఘనంగా సన్మానించారు. ఆమెకు మెరిట్ సరిఫికేట్, మెడల్ అందజేసి అభినందనలు తెలిపారు.

**భవిష్యత్తులో క్రీడల్లో మరింత రాణించేలా ప్రోత్సహిస్తా**

**నివారిక తండ్రి మున్నూరు నర్సింహులు తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ "మా కూతురు జాతీయస్థాయిలో బ్రాంజ్ పతకం సాధించడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు.భవిష్యత్తులో కూడా క్రీడల్లో మరింత రాణించేలా ప్రోత్సహిస్తానని అన్నారు.అలాగే తన కుమార్తెను క్రీడల్లో ప్రోత్సహం అందించిన బి.గోపాలం, రాములు,పాఠశాల ప్రిన్సిపాల్ గాయత్రి, పీఈటీ ప్రశాంత్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. నిహారిక సాధించిన విజయానికి పాఠశాల ప్రిన్సిపాల్ గాయత్రి, పీఈటీ ప్రశాంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు.కష్టపడి సాధన చేస్తే ఏ స్థాయి నుంచి అయినా ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని నిహారిక విజయం మరోసారి నిరూపించిందని పేర్కొన్నారు.**

**- నిహారిక తండ్రి మున్నూరు నర్సింహులు**

స్నేహిత ఎక్స్‌ప్రెస్
19-04-2026
ఆదివారం
హైదరాబాద్
expresstelugudaily.com




# నూతన అదనపు కోర్టు భవనం ప్రారంభం

**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నందికొట్కూరు పట్టణంలో సీనియర్ సివిల్ మరియు జూనియర్ సివిల్ కోర్టుల సముదాయలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయ మూర్తులు జస్టిస్ బి. కృష్ణ మోహన్,జస్టిస్ కె.శ్రీనివాస రెడ్డి,మరియు జస్టిస్ ఎ.హరి హర నాథ శర్మ,శనివారం ముఖ్య అతిథులుగా హాజరై నూతన భవనాన్ని ప్రారంభించారు.కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా నందికొట్కూరులో పర్యటించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా 88 అదనపు కోర్టులను ఏర్పాటు చేసే విధంగా ఆదేశాలు ఇవ్వగా ప్రభుత్వం ఉమ్మడి కర్నూలు జిల్లాలో 21 అదనపు కోర్టు భవన నిర్మాణాలకు చర్యలు చేపట్టింది.అందులో భాగంగా నందికొట్కూరు ప్రజలకు న్యాయ వ్యవస్థను మరింత చెరువ చేసేందుకు సివిల్ మరియు జూనియర్ సివిల్ కోర్టుల సముదాయ ఆవరణంలో శనివారం నూతన భావనాన్ని హైకోర్టు న్యాయమూర్తులు ప్రారంభించారు.న్యాయ వ్యవస్థ ద్వారా కొత్త కోర్టు కీలకంగా మారుతుందని న్యాయవాదులు అభిప్రాయం వ్యక్తం చేశారు.వేద పండితులు పూర్ణ కుంబంతో స్వాగతం పలికి అనంతరం సర్వమత పార్దనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ప్రధాన నాయమూర్తి జి.కబర్ధి,నందికొట్కూరు సివిల్ మరియు జూనియర్ సివిల్ జడ్జి లు,శోభ రాణి, దివ్య,ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ లు తదితరులు పాల్గొన్నారు.

## నందికొట్కూరు టౌన్ రూరల్
# పోలీస్ స్టేషన్లలో క్రైమ్ రివ్యూ

**- జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్**





నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్: నంద్యాల జిల్లా ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలోని నందికొట్కూరు టౌన్ మరియు రూరల్ పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోని ఫిర్యాదుదారులచే గౌరవంగా మాట్లాడి సమస్యలు పరిష్కరించాలన్నారు. పోలీస్ స్టేషన్ కువచ్చే ఫిర్యాదుదారులతో గౌరవంగా మాట్లాడి సమస్యలు పరిష్కరించాలి. పిజిఆర్ఎస్ ఫిర్యాదులపై ఆరా తీశారు. సీసీ టీఎన్ఎస్ పనితీరుపై సిబ్బందితో మాట్లాడి తగు సూచనలు తెలియజేశారు.ముఖ్యంగా నందికొట్కూరు టౌన్ మరియు రూరల్ సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో గల పెండింగ్ కేసులపై క్షుణ్ణంగా రివ్యూ నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం ఉన్న పెండింగ్ కేసులను పరిష్కరించేందుకు అనగా దర్యాప్తు,ముద్దాయిల అరెస్టు, (నాన్ బెయిలబుల్ వారెంట్) లను ఎగ్జిక్యూట్ చేయడంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలన్నారనేరం చేసిన వారికి శిక్ష పడేలా దర్యాప్తు నిర్వహించి పోలీస్ శాఖపై ప్రజల నమ్మకాన్ని పెంపొందించాలి. సైబర్ క్రైమ్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలి. మహిళల హక్కులు, చట్టపరమైన రక్షణ,మహిళా సాధికారిత మొదలగు అంశాలపై భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ప్రభుత్వం తీసుకునే చర్యలను ప్రజలకు వివరించాలి. మీ పోలీస్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాలలో ప్రజల ఐక్యత కొరకు గ్రామసభలు నిర్వహించి ఎలాంటి గొడవలు జరగకుండా చర్యలు తీసుకోవాలి.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్,నందికొట్కూరు రూరల్ సర్కిల్ మరియు టౌన్ పోలీస్ అధికారులు తదితరు పాల్గొన్నారు.



# హైకోర్టు న్యాయమూర్తి స్వాగతం పలికిన జిల్లా ఎస్పి

**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయ మూర్తులు జస్టిస్ బి.కృష్ణ మోహన్,జస్టిస్ కె.శ్రీనివాస రెడ్డి,మరియు జస్టిస్ ఎ.హరి హరనాథ శర్మ,నందికొట్కూరు టౌన్ నందు అదనపు జెఎఫ్ సిఎం కోర్టు ప్రారంభ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్ న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికి ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హుగ్గెల్లి తండాలో అర్రివే అలీవ్ రోడ్డు భద్రత పై అవగాహన

**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** జహీరాబాద్ మండలంలోని హుగ్గెల్లి తండాలో జహీరాబాద్ పోలీసులు ఆధ్వర్యంలో అర్రివే అలీవ్ రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమంలో భాగంగా, గ్రామ ప్రజల రక్షణను దృష్టిలో ఉంచుకుని గ్రామ సర్పంచ్ ప్రతినిధి భీమ్ రావ్ రాథోడ్,స్వంతంగా 50 హెల్మెట్లు విరాళంగా అందించారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం,ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ఎంత ముఖ్యమో తెలియజేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. సర్పంచ్ ఈ చొరవ గ్రామ ప్రజలలో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. హెల్మెట్ వినియోగం వల్ల ప్రమాదాల సమయంలో ప్రాణాపాయం తగ్గుతుందని తెలియజేస్తూ..ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలని ఈ కార్యక్రమం ద్వారా సూచించారు.

గ్రామస్థులు ఈ మంచి కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ..సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో భద్రతా సంస్కృతిని పెంచడంలో ఎంతో ఉపయోగపడతాయని అందరూ అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాంలో సబ్ ఇన్‌స్పెక్టర్ కాశీనాథ సర్, గ్రామ కార్యదర్శి సమత,హెడ్ మాస్టర్ శర్మ,ఉప సర్పంచ్ కంటి రామ్,వార్డు సభ్యులు,గ్రామ నాయకులు బికు రాథోడ్,దీవి దాస్,గోనె,కిషన్,లాలూ, రవీందర్,కృష్ణ,సాయి కిరణ్, సునీల్,అనిల్,చందు,విజయ్,రాజు, మధు,ప్రభు, రాహుల్,రవి,పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.







# భూగర్భ జలాలను పెంచడమే కూటమి లక్ష్యం

**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కూటమి ప్రభుత్వం భూగర్భ జలాల మట న్ని పెంచి నీటి వృధాను అరికట్టే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం జల జీవం కార్యక్రమంలో భాగంగా శనివారం నందికొట్కూరు మున్సిపాలిటీలో జల హారతి పథకం కింద ఏర్పాటు చేసిన నూతన బోరును ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రారంభించి జలహారతి ఇచ్చారు.ఈ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..జలజీవం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం వల్ల నీటిమట్టం పెరిగి రైతు పొలాలకు కొరత లేకుండా అందుతుంది అదేవిధంగా తాగునీటి సమస్య కూడా ఉండదని అన్నారు.జల సంరక్షణకు ప్రజల సహకారం ఎంతైనా అవసరమని అన్నారు.మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రతి పౌరుడు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



